కృష్ణా డెల్టా సాగుకు నీరేది?

- గోదావరిలో 14 అడుగులకు చేరని ప్రవాహం
- ఖాళీ అయిన 'పులిచింతల'
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా కృష్ణా డెల్టాలో పంటల సాగుకు నీటి విడుదలపై ఇంకా స్పష్టత రాలేదు. గతేడాది జూన్ ఏడో తేదీనే ఖరీఫ్ సాగుకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది ఇప్పటికీ ప్రణాళికలు రూపొందించలేదు. మరోపక్క ఎగువ ప్రాజెక్టుల్లో నీరు లేకపోవడంతో సాగునీటి విడుదలలో తీవ్ర జాప్యం జరిగే పరిస్థితి కనిపిస్తోంది. కాల్వలు, డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కనీస నిర్వహణ ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. దీంతో, సాగునీరు, పంటల సాగులో సమస్యలు ఎదురవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో కృష్ణా జిల్లాలో 4,27,294 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ ప్రణాళికలు రూపొందించింది. రాష్ట్రంలోనే అత్యధికంగా 4,10,825 ఎకరాల్లో వరి సాగయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. నీటి లభ్యత ఆసరాగా కాలువల ఎగువ ప్రాంతాల్లో జూన్‌లోనూ, శివారు ప్రాంతాల్లో జులైలోనూ వరి నారు మళ్లు వేస్తారు. ప్రకాశం బ్యారేజీ నుండి కాలువల ద్వారా నీరు విడుదల చేసిన తర్వాతే అత్యధిక విస్తీర్ణంలో వరి సాగుకు సన్నద్ధమవుతారు. నారుమళ్లు వేస్తారు. వరి మాగాణుల్లో రెండో పంటగా రబీలో అపరాలు సాగు చేస్తారు. మొదటి పంట సాగులో జాప్యం జరిగితే రెండో

గుర్రపు డెక్కతో నిండిన దోసపాడు కాల్వ

పంట దిగుబడులపై ప్రభావం చూపుతుంది. నవంబర్ నెలాఖరులోపు అపరాల పంట సాగు మొదలైతేనే వాతావరణం సహకరించి దిగుబడులు వస్తాయి. ఈ నేపథ్యంలో జూన్, జులై, ఆగస్టుల్లో నాట్లు పూర్తి చేయడానికి రైతులు ప్రయత్నిస్తారు. ఈ ఏడాది నీటి విడుదలపై ఇరిగేషన్ అధికారులు ఇప్పటి వరకు ప్రణాళిక విడుదల చేయలేదు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇరిగేషన్ ఎడ్వయిజరీ బోర్డు సమావేశం నిర్వహించి నీటి విడుదలపై నిర్ణయాన్ని ప్రకటించే అవకాశముంది.

సాగు నీటి విడుదలలో తీవ్ర జాప్యం?

ప్రకాశం బ్యారేజీకి ఎగువ ఉన్న పులిచింతల ప్రాజెక్టు నీరులేక బోసిపోతోంది. గోదావరి నదిలో 14 అడుగులకుపైబడి ప్రవాహం ఉంటేనే పట్టిసీమ ద్వారా నీటిని ప్రకాశం బ్యారేజీకి మళ్లించాలి. గోదావరిలో ప్రవాహం ఆ స్థాయిలో లేదు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో ఎగువన వర్షాలు కురిసి నీటి ప్రవాహం పెరిగిన తర్వాతే నదుల నుంచి నీటి విడుదల సాధ్యం అవుతుంది. దీంతో, ఈ ఏడాది డెల్టాకు నీటి విడుదలలో తీవ్ర జాప్యం జరిగే పరిస్థితి కనిపిస్తోంది.

కాలువలు, డ్రెయిన్ల నిర్వహణకు నిధులు కరువు

డెల్టాలోని కాల్వలు, డ్రెయినేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. నాలుగు రోజులు ఎండలు కాస్తే దిగువ ప్రాంతాలకు నీరు అందడం గగనమవుతోంది. రెండు రోజులు వర్షం కురిస్తే డ్రెయిన్లలో నీరు కదలక ఎగదన్ని పంట పొలాలను ముంచెత్తుతుంది. ఈ నేపథ్యంలో వీటి నిర్వహణకు ఈ ఏడాది రూ.53 కోట్లు అవసరం అవుతాయని కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (సిఎడిఎ)కు ఇరిగేషన్ అధికారులు నివేదికలు పంపారు. నీటి శిస్తు ద్వారా సమకూరిన నిధులను మాత్రమే వీటి నిర్వహణకు సిఎడిఎ కేటాయిస్తోంది. ఈ ఏడాది ఎన్నికల్లో మునిగిపోవడంతో చాలా గ్రామాల్లో నీటి శిస్తు చెల్లింపులకు సంబంధించి ఆన్‌లైన్ సైట్‌ను అప్‌డేట్ చేయలేదు. నామమాత్రంగానే వసూళ్లు జరిగాయి. దీంతో, కనీస నిర్వహణకు ఈ ఏడాది నిధులు విడుదలయ్యే పరిస్థితి కనిపించడం లేదు.

సిఇఒ, సిఎస్‌కు అభినందనలు

- ఎపి జెఎసి అమరావతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన సిఇఒ ముఖేష్‌కుమార్ మీనాకు, నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన నీరబ్‌కుమార్ ప్రసాద్‌కు ఎపి జెఎసి అమరావతి అభినందనలు తెలిపింది. ఈ మేరకు ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ జనరల్ సెక్రటరీలు వలిశెట్టి దామోదరరావు, ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రమేష్‌కుమార్ శుక్రవారం వారిని కలిసి అభినందనలు తెలిపారు.

తేనెటీగల దాడిలో రైతు మృతి

ప్రజాశక్తి- డెంకాడ (విజయనగరం జిల్లా)

తేనెటీగల దాడిలో ఓ రైతు మృతి చెందిన సంఘటన విజయనగరం జిల్లా డెంకాడలో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... డెంకాడ గ్రామానికి చెందిన రొంగలి కృష్ణ (63) పశువులకు మేత వేయడానికి గురువారం ఉదయం తమ కళ్లానికి వెళ్లారు. అక్కడ ఆయనపై ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేశాయి. దీంతో కృష్ణ స్పృహ కోల్పోయారు. అటుగా వెళ్తున్న గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు భోగాపురం సిహెచ్‌ఎన్‌సికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో విజయనగరం జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైసిపి కార్యకర్తల రక్షణకు జిల్లా కమిటీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో వైసిపి ఘోర పరాజయం చెందాక రాష్ట్రవ్యాప్తంగా వైసిపి కార్యకర్తలపై టిడిపి దాడులకు పాల్పడుతోందని, వాటిని అడ్డుకుని కార్యకర్తలకు రక్షణ కల్పించేందుకు జిల్లా స్థాయి కమిటీలు వేసినట్లు వైసిపి తెలిపింది. వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఇటీవల ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులతోపాటు మాజీ ఎమ్మెల్యేలు శుక్రవారం కలిశారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు, పల్నాడు, రాయలసీమ జిల్లాలకు చెందిన పలువురు నాయకులు కలిశారు. టిడిపి దాడులను నిలువరించి కార్యకర్తలకు అండగా వుండేందుకు ప్రతి జిల్లా స్థాయిలో కమిటీలను వేయాలని జగన్ ఆదేశించారు. ఈ కమిటీల్లో ఇటీవల గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపిలతోపాటు ఎమ్మెల్సీలు, న్యాయవాదులు వుండాలని సూచించారు. దాడులకు గురైన వారిని పరామర్శించి వారికి అండగా నిలవాలని, జిల్లా ఎస్‌పిలను కలిసి ఫిర్యాదు చేయాలని కోరారు.

మహిళలకు ఉచిత ప్రయాణం కోసం కొత్త బస్సులను కొనుగోలు చేయాలి

- పిటిడి ఎంప్లాయిస్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కొత్తగా ఏర్పడబోయే టిడిపి ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడాన్ని స్వాగతిస్తున్నట్లు ఎపి పిటిడి ఎంప్లాయీస్ యూనియన్ తెలిపింది. ఈ ఉచిత ప్రయాణం పథకాన్ని అమలు చేసేందుకు ఆర్‌టిసిలో ప్రస్తుతమున్న బస్సులు ఏమాత్రం సరిపోవని, ప్రయాణికులకు తగ్గట్టు కొత్త బస్సులను కొనుగోలు చేయాలని కోరింది. ఈ మేరకు ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు, జివి నర్సయ్య.. కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నారా చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్, పురందేశ్వరికి శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రంలో ఇటీవల అక్రమ రవాణా పెరిగిపోయిందని, దానిని నియంత్రించి ఆర్‌టిసిని లాభాల బాట పట్టించేందుకు కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఆర్‌టిసిని ప్రజలకు మరింత చేరువ చేయాలని కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలుపుతూ ఎపి పిటిడి బిసి ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్‌పి శేషగిరిరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

శ్రీశ్రీ కుమారుడు వెంకటరమణ కన్నుమూత

అమెరికాలో ముగిసిన అంత్యక్రియలు

ప్రజాశక్తి - గుంటూరు

శ్రీరంగం వెంకటరమణ (ఫైల్)

మహాకవి శ్రీశ్రీ కుమారుడు శ్రీరంగం వెంకట రమణ (59) అనారోగ్య కారణాలతో గురువారం అమెరికాలోని కనెక్టికల్ రాష్ట్రంలోని ఆయన స్వగృహంలో కన్నుమూశారు. ఈ విషయాన్ని గుంటూరులోని వారి బంధువు డాక్టర్ రమణ యశస్వి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరంగం వెంకటరమణకి భార్య మాధవి, కుమారుడు శ్రీనివాసరావు, కుమార్తె కవిత ఉన్నారు. ఆయన భార్యది పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం గణపవరం గ్రామం. శుక్రవారం సాయంత్రం అమెరికాలో వెంకట రమణ అంత్యక్రియలు పూర్తి అయినట్లు డాక్టర్ రమణా యశస్వి తెలిపారు. పాతికేళ్ల క్రితం శ్రీరంగం వెంకటరమణ అమెరికా వెళ్లారు. అక్కడే ఫైజర్ కంపెనీ పరిశోధనా విభాగంలో పనిచేశారు. మహాకవి శ్రీశ్రీ భార్య సరోజా శ్రీశ్రీ 80 సంవత్సరాల వయస్సులో కుమారుడిని కోల్పోయారని, ఆమెకు, ఆమె కుటుంబ సభ్యులకు సాహితీ వేత్తలు సానుభూతి తెలిపారు. రమణ మృతికి సంతాపం తెలిపిన వారిలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, కృష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జివి పూర్ణచంద్, సాహితీ స్రవంతి రాష్ట్ర కమిటీ, అభ్యుదయ రచయితల సంఘం(అరసం), శ్రీశ్రీ సాహిత్యనిధి సభ్యులు ఉన్నారు.

సిపిఎఫ్ ఫ్యాక్టరీ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న కార్మికులు

'సిపిఎఫ్'ని తెరిపించాల్సిందే..

- ఫ్యాక్టరీ గేటు వద్ద కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - గణపవరం (పశ్చిమగోదావరి జిల్లా)

పశ్చిమగోదావరి జిల్లా గణపవరం మండలం సరిపల్లిలోని సిపిఎఫ్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని కార్మికులు ఫ్యాక్టరీ వద్ద శుక్రవారం ఆందోళన నిర్వహించారు. సిపిఎఫ్ ప్రయివేట్ లిమిటెడ్ చేపలు, రొయ్యల మేత తయారీ ఫ్యాక్టరీ నష్టాల్లో ఉందంటూ థాయిలాండ్‌కు చెందిన యాజమాన్యం ఫ్యాక్టరీ గేటుకు తాళాలు వేసి ఇటీవల కార్మికులను తొలగించిన సంగతి తెలిసిందే. దీంతో 71 మంది కార్మికులు రోడ్డున పడ్డారు. కనీసం ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఫ్యాక్టరీ మూసివేసి తమను తొలగించడం దారుణమని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఫ్యాక్టరీ తెరిపించి తమకు జీవనోపాధి చూపాలని జిల్లా కార్మిక శాఖాధికారులను కోరారు. ఇప్పటి వరకు తమకు ఎటువంటి నష్టపరిహారమూ అందజేయలేదని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు సిఐటియు ఆధ్వర్యాన పోరాడతామని కార్మికులు స్పష్టం చేశారు. ఆందోళనలో కార్మికులు డి.సాయికృష్ణ, జి.శ్రీనివాసరాజు, ఎస్.ఏసుబాబు, యాసారపు రామకృష్ణ, డి.రాధాకృష్ణ, బి.రాంబాబు, ఎస్.రమణ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు

ప్రజాశక్తి - సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా)

సమస్యలు పరిష్క రించడంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా ఏ క్షణమైనా నిరధిక సమ్మెకు వెళ్తామని పార్వతీపురం మన్యం జిల్లా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పట్టణ కమిటీ నాయకులు హెచ్చరించారు. సాలూరు మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఫకీర్ రాజుకు శుక్రవారం వారు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు టి శంకరరావు, రాముడు మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా కార్మికుల సమస్యల పట్ల మున్సిపల్ కమిషనర్ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అనివార్య పరిస్థితుల్లో సమ్మెకు దిగుతామని చెప్పారు. 2024 జనవరి నెలలో పండుగ ఖర్చులకు ప్రభుత్వం విడుదల చేసిన వెయ్యి రూపాయలు, అదే నెలలో వేతనం బకాయి రూ.మూడు వేలు, ఫిబ్రవరి వేతన బకాయి రూ. ఆరు వేలు చెల్లించకుండా తాత్సారం చేస్తున్నారని చెప్పారు. డ్రైవర్లకు రూ.24,500 పెంచిన వేతనమూ అమలు చేయలేదని తెలిపారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలివ్వాలని కౌన్సిల్‌లో చేసిన తీర్మానాన్ని సైతం అమలు చేయలేదని అన్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కమిషనర్‌ను కోరితే ఆమె నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోయారు.

కొడాలి, వంశీ ఇళ్లపై రాళ్ల దాడి

- విజయవాడ, గుడివాడల్లో ఉద్రిక్తత

ప్రజాశక్తి - గుడివాడ, గన్నవరం

మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఇళ్లపై శుక్రవారం టిడిపి కార్యకర్తలు దాడులకు దిగారు. దీంతో విజయవాడ, కృష్ణాజిల్లా గుడివాడల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికుల కథనం ప్రకారం.. విజయవాడలో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ఇంటిపై యార్లగడ్డ అనుచరులు దాడి చేశారు. వంశీ నివాసం ఉంటున్న విజయవాడ పాలీక్లీనిక్ రోడ్డులోని అపార్ట్‌మెంట్ వద్ద వీరంగం సృష్టించారు. గన్నవరం ఎమ్మెల్యేగా ఎన్నికైన యార్లగడ్డ వెంకట్రావు అనుచరులు సుమారు 20 మంది నాలుగు కార్లలో ఆ అపార్ట్‌మెంట్ వద్దకు వెళ్లారు. వంశీ ఉంటున్న నాలుగో ఫ్లోర్‌వైపు రాళ్లు విసిరారు. ఈ దాడిలో కింద పార్కింగ్‌లో ఉన్న వంశీకి చెందిన రెండు కార్లు ధ్వంసమయ్యాయి. అనంతరం అపార్ట్ మెంట్‌ను నలువైపులా చుట్టుముట్టి... వాహనాల్లో తిరుగుతూ హల్‌చల్ చేశారు. పోలీసులు లాఠీచార్జ్ చేసి అందరినీ చెదరగొట్టారు. ఇంకా అక్కడ ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. పోలీ సులను పెద్దఎత్తున మోహరించారు. దాడి సమయంలో ఇంట్లో వంశీతోపాటు ఆయన అనుచరులు ఓలుపల్లి రంగా, కాట్రు శేషు, రాము, నాని ఉన్నారు. విజయవాడ రూరల్ మండలం నున్న ప్రాం తానికి చెందిన వైసిపి నాయకులు వంశీని అపార్ట్‌మెంట్‌లో కలిసి వెళ్లిన తర్వాత ఈ ఘటన జరిగింది. తెలుగు యువతకు చెందిన కొందరు నాయకులు గుడివాడలోని కొడాలి నాని ఇంటిపైకి రాళ్లు, గుడ్లతో దాడి చేశారు. ఆపై ఇంటి బయట రోడ్డుపై టపాసులు కాల్చి నానా హంగామా సృష్టించారు. ఇంట్లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. టిడిపి కార్యకర్తలను అక్కడి నుంచి పంపే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో పోలీసులతో టిడిపి కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. విజయవాడ రాజీవ్‌నగర్‌లో నివాసం ఉంటున్న వైసిపి నాయకులు పెద్దిరెడ్డి శివారెడ్డి ఇంటిపై గురువారం అర్ధరాత్రి టిడిపి కార్యకర్తలు రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో ఆయన కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. ఇంటి బయట ఉన్న ఫర్నీచర్‌ను పూర్తిగా ధ్వంసం చేశారు. ఆపై శివారెడ్డిని చంపేస్తామంటూ బెదిరిస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ సమయంలో ఇళ్ల నుంచి బయటకు వచ్చిన స్థానికులు భయంతో వణికిపోయారు. ఈ దాడిపై పెద్దిరెడ్డి శివారెడ్డి నున్న పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

వైసిపికి రావెల కిశోర్‌బాబు రాజీనామా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు వైసిపికి శుక్రవారం రాజీనామా చేశారు. రాష్ట్రంలో నాలుగు దశాబ్దాలుగా మందకృష్ణ నాయకత్వంలో జరుగుతున్న ఎస్‌సి వర్గీకరణ పోరాటం తుది దశకు వచ్చిందని పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం వర్గీకరణకు అనుకూలంగా వున్నందున వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ వెంట నడవనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్తానన్నారు.

LOST OF PASSPORT

I.Bollikolla Hari Babu S/o.Bollikolla Radha Krishna, D.No.48-11-100, Flat No. C3, Nimmala Apartment, Urrency Nagar, 1st Road, NTR Health University, Near Ramavarappadu Ring Road Vijayawada, NTR District. A.P., I am residing in above address, recently I lost my passport with bearing No:J1216881 Lost by me on 24-05-2024. While I am going for Kinnera xerox Centre Ramachandra Rao Peta, ELuru , so if anybody finds it kindly inform to above address.

Bollikolla Hari Babu
Cell : 8500338866

MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
రిజిస్టర్డు ఆఫీసు: 4/470ఏ (ఓల్డ్), డబ్ల్యు/638/ఏ (న్యూ), మణప్పురం హౌస్ వలపాడ్ త్రిషూర్, కేరళ-680567
కార్పొరేట్ ఆఫీసు: మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, 3వ అంతస్తు, యూనిట్ నెం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్లా రోడ్, అందేరి ఈస్ట్, ముంబయి-400093, మహారాష్ట్ర. **ఫోన్ నెం.**022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ *[యాక్ట్] 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో తెలిపిన విధంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సదరు రూల్స్ యొక్క 9తో చదువబడే సదరు *[చట్టం] యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారని ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, దిగువ సంబంధిత ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మొత్తం **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

క్ర. సం	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు/ లాన్/ బ్రాంచ్	సృష్టించబడిన వడ్డీకి సంబంధించి సెక్యూర్డ్ అస్సెట్ యొక్క వివరణ	పంపబడిన డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది
1	బూసురోతు అరుణ్‌కుమార్ బూసురోతు వరలక్ష్మి బూసురోతు పైడి రాజు /NHL01160013252/ కోరుకొండ రోడ్ రాజమండ్రి	ఆర్.సర్వే నెం.550, డో నెం.3-11 దగ్గర, బ్లాక్ నెం.3, గుటాల పంచాయతీ, గుటాల శివారు కొత్త పట్టిసీమ గ్రామం, పోలవరం మండలం, ఏలూరు జిల్లా, గాంధీ బొమ్మ సెంటర్, పోలవరం, పి.ఓ.గుటాల ఇడిఎస్ఓ, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్, పిన్: 534341	18-03-2024 & Rs. 5,07,129/-	03-06-2024

తేది: 8 జూన్, 2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ICICI Home Finance
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి- కుర్ల రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.
బ్రాంచి ఆఫీసు: నార్త్ సైడ్, 1వ అంతస్తు, ప్లాట్ నం.ఎ-36, 2వ బ్లాక్, 76-1-4; లలిత భాస్కర్ ఎంటర్‌ప్రైజెస్, గాంధీపురం-2, రాజమహేంద్రవరం, ఆం.ప్ర.-533103.

(రూల్ 8(6)కు నియమాలను చూడండి)

స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఇందు దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/లాడ్జ్‌చేయబడినది, దానిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే **భౌతిక స్వాధీనంచేసుకోబడినది.** మరియు దానిని ఇందు దిగువ ఇచ్చిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

క్ర సం.	రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/చట్టబద్ధ వారసులు పేరు, రుణ ఖాతా నం.	ఏవేని తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అసెట్ వివరాలు	బకాయి మొత్తాలు	రిజర్వు ధర / ధరావత్తు	ఆస్తి పరిశీలన తేది& సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	ధనంజయ రావు గుబ్బాల (రుణగ్రహీత), గుబ్బాల మంగమ్మ, జయరాం ఏజెన్సీస్ (సహ-రుణగ్రహీత), Loan Account No. LHRJY00001453021 & LHRJY00001359409 & LHRJY00001359407	"ఆర్.ఎస్.నం. 111/4, డోర్ నం. 3-268/9 సమీపంలో, కడియపసవరం, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా, కడియం 111/4", రాజమండ్రి, ఆం.ప్ర.-533126.	Rs. 1,11,59,377/- June 04, 2024	Rs. 1,46,16, 900/- / Rs. 14,61,690/-	July 08, 2024 11:00 AM 03:00 PM	July 16, 2024 02:00 PM 03:00 PM

మా వేలం ఏజెన్సీ **గ్లోబ్ టెక్** యొక్క వెబ్‌సైట్ (**URL Link- https://BestAuctionDeal.com**) పై ఆన్‌లైన్ వేలం నిర్వహించబడుతుంది. **జూలై 15, 2024 సా.5.00గం.ల వరకు** తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించవలసిందిగా తాకట్టుదారులకు నోటీసు ఇవ్వబడుచున్నది, విఫలంచెందిన ఏదైతే, ఈ సెక్యూర్డ్ అసెట్స్‌ను పై షెడ్యూలు ప్రకారం విక్రయించబడుతుంది.
ఆసక్తిగల బిడ్డరుదారులు **జూలై 15, 2024న సా.04:00గం.లు** లేదా ముందుగా **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, నార్త్ సైడ్, 1వ అంతస్తు, ప్లాట్ నం.ఎ-36, 2వ బ్లాక్, 76-1-4; లలిత భాస్కర్ ఎంటర్‌ప్రైజెస్, గాంధీపురం-2, రాజమహేంద్రవరం, ఆం.ప్ర.-533103.** వద్ద (కాలం ఇ ని చూడండి) ధరావత్తు (ఇఎండి)/ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్టు (డిడి)ని దాఖలుచేయవలెను. పై పేర్కొన్న సమయం ప్రకారం ఆసక్తిగల బిడ్డరుదారులు వారి ఆఫర్‌ను దాఖలుచేయలేక పోతే, వారు సంతకంచేసిన టెండరు పత్రాల కాపీని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, నార్త్ సైడ్, 1వ అంతస్తు, ప్లాట్ నం.ఎ-36, 2వ బ్లాక్, 76-1-4; లలిత భాస్కర్ ఎంటర్‌ప్రైజెస్, గాంధీపురం-2, రాజమహేంద్రవరం, ఆం.ప్ర.-533103.** వద్ద **జూలై 15, 2024న** లేదా ముందుగా **సా.05.00గం.లకు ముందు** దాఖలుచేయవచ్చును. ధరావత్తు డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్టు ను **రాజమండ్రి** వద్ద చెల్లుబడునట్లుగా **"ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్- వేలం"** పేరున నేషనలైజ్డ్/షెడ్యూల్డు బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్టు (డిడి)ని డిపాజిట్‌చేయవలెను.
పరిశీలన, వేలం యొక్క నియమాలు& నిబంధనలు లేదా టెండర్లు దాఖలుచేయుటకు సంబంధించిన ఏవేని తదుపరి సందేహాల కొరకు, దయచేసి సంప్రదించండి: **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను 9920807300** పై లేదా **మా సేల్స్& మార్కెటింగ్ పార్టనర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్.**
ఏవేని తదుపరి కారణాలు చూపకుండానే ఏవేని లేదా అన్ని బిడ్స్‌ను తిరస్కరించు అధికారాలను అధీకృత అధికారి అధికారాలు కలిగియుంటారు.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి దర్శించండి: **https://www.icicihfc.com/**

తేది: జూన్ 08, 2024, ప్రదేశం: రాజమండ్రి
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
Union Bank of India
A Government of India Undertaking

స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్, 3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్-500095. టెలి నెం.9324912041,
Email: ubin0812048@unionbankofindia.bank

అమ్మకంకు సంబంధించిన రుణగ్రహీతకు సమాచార ప్రకటన (30 రోజుల ప్రకటన)
సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/ 8(6)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డు క్రెడిటార్ వారు, నిర్ణీత సమయంలోపు బకాయి మొత్తాలను చెల్లించమని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద కాస్ట్ డిమాండ్ నోటీసును జారీచేశారు. నిర్ణీత కాలవ్యవధిలోపు సదరు నోటీసును మీరు అనుసరించుటలో విఫలంచెందినందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిరా సెక్యూర్డు అసెట్స్‌ను అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకున్నారు.
సెక్యూర్డు అసెట్స్‌ను స్వాధీనలంలోకి తీసుకున్నా తరువాత కూడా, మీరు బ్యాంకుకు బకాయి మొత్తాలను చెల్లించలేదు. అందువలన ఆన్‌లైన్ విధానంలో ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 30 రోజుల తరువాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుటచే దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం వచ్చింది. ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోసహా ఇ-వేలం తేదిమరియు సమయం మీరు వీడిగా తెలియజేయబడును.
కావున, అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా బ్యాంకుచే వెచ్చించిన తదుపరి వడ్డీ, ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా బ్యాంకుకు మీ బకాయిలను చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకం కోసం తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8)లో పేర్కొన్నట్లు మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

1) బ్రాంచ్ : స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 3వ అంతస్తు, సుల్తాన్ బజార్, కోటి, హైదరాబాద్-500095 ద్వారా జారీ చేయబడిన డిమాండ్ నోటీసు

వీరికి: రుణగ్రహీతలు/తాకట్టుదారులు/హామీదారులు: 1) మెసర్స్ ట్రాన్స్‌స్ట్రాయ్ (ఇండియా) లిమిటెడ్, ప్లాట్ నెం.201, 202ఏ &202బి, గుట్టల బేగంపేట్, కావూరి హిల్స్, హైదరాబాద్-500081. **2) శ్రీ రాయపాటి జీవన్, తండ్రి రాయపాటి గోపాల కృష్ణ,** 4-20-14/1, కెఎల్‌పి స్కూల్ రోడ్, రింగ్ రోడ్, సిద్ధార్థ నగర్, పట్టాభిపురం, గుంటూరు-522006. **3) శ్రీ రాయపాటి జగదీష్, తండ్రి రాయపాటి గోపాలకృష్ణ,** కెఎల్‌పి స్కూల్ రోడ్, పట్టాభిపురం, గుంటూరు-522006. 4) **శ్రీమతి లక్ష్మి (శ్రీమతి లీలా కుమారి యొక్క చట్టపరమైన వారసులు), తండ్రి రాయపాటి సాంబశివ రావు,** 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం బీ చంద్రమౌళి నగర్, గుంటూరు-522006. **5) రాయపాటి రంగా రావు (హామీదారు మరియు శ్రీమతి లీలా కుమారి యొక్క చట్టపరమైన వారసుడు), తండ్రి రాయపాటి సాంబశివ రావు,** సర్వే నెం.301, 302 & 303, టిఎస్ నెం.1, బ్లాక్ నెం.1, వార్డు నెం.2, కొత్త వార్డు నెం.3, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు-522006. **6) శ్రీమతి దేవికా రాణి (హామీదారు మరియు శ్రీమతి లీలా కుమారి యొక్క చట్టపరమైన వారసుడు), తండ్రి రాయపాటి సాంబశివ రావు,** 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం చంద్రమౌళి నగర్‌బీ గుంటూరు-522006. **7) శ్రీమతి సిహెచ్.వాణి, భర్త శ్రీధర్,** 8-2-684/2, ఫ్లాట్ నెం.106, రాక్ లెవల్ అపార్ట్‌మెంట్స్, గులోమ్హర్ అవెన్యూ, రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500033. **8) శ్రీ నారయ్య చౌదరి, తండి లేట్ వీరయ్య చౌదరి,** 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, చంద్రమౌళి నగర్, గుంటూరు-522006. **9) శ్రీ. యలమంచిలి విజయ్ (యలమంచిలి జగన్మోహన్ రావు చట్టపరమైన వారసుడు), తండ్రి శ్రీ. జగన్మోహన్ రావు యలమంచిలి (లేట్),** డోర్ నెం.6-4-101, 4/2-3వ లైన్, అరండేల్‌పేట, గుంటూరు-522006. **10) శ్రీ యలమంచిలి అజయ్ (యలమంచిలి జగన్మోహన్ రావు చట్టపరమైన వారసుడు), తండ్రి. జగన్మోహన్ రావు యలమంచిలి (లేట్),** డోర్ నెం 6-4-101, 4/2-3వ లైన్, అరండేల్ పేట, గుంటూరు-522006. **11) శ్రీ యలమంచిలి సంజయ్ (యలమంచిలి జగన్మోహన్ రావు చట్టపరమైన వారసుడు), తండ్రి శ్రీ.జగన్మోహన్ రావు యలమంచిలి (లేట్),** డోర్ నెం.6-4-101, 4/2-3వ లైన్, అరండేల్ పేట, గుంటూరు-522006. **12) శ్రీ.చెరుకూరి శ్రీధర్,** 8-2-684/2, ఫ్లాట్ నెం.106, రాక్ లెవల్ అపార్ట్‌మెంట్స్, గులోమ్హర్ అవెన్యూ, రోడ్ నెం 12, బంజారాహిల్స్, హైదరాబాద్-500033.

సర్/మేడం,

విషయం: దీ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు బాకీయున్న మొత్తాలను రాబట్టుట కొరకు **(1)** డా.జగన్మోహన్ రావు యలమంచిలి, **(2)** మెసర్స్ ట్రాన్స్‌స్ట్రాయ్ (ఇండియా) లిమిటెడ్, **(3)** శ్రీమతి లీలాకుమారి (లేట్) మరియు శ్రీ.రంగరావుకు చెందిన ఆస్తి యొక్క అమ్మకం.
ఆస్తి-1 & 2కు సంబంధించి డిమాండ్ నోటీసు తేది: 01.01.2016 మరియు ఆస్తి-3కు సంబంధించి డిమాండ్ నోటీసు తేది: 02.12.219.
ఆస్తి-1 & 2కు సంబంధించి స్వాధీనతా నోటీసు తేది: 08.09.2017 మరియు ఆస్తి-3కు సంబంధించి స్వాధీనతా నోటీసు తేది: 17.03.2020
ఆస్తి యొక్క షెడ్యూల్:
బిక్కవోలు గ్రామం & మండలం, తూర్పు గోదావరి జిల్లా వద్ద కమర్షియల్ ల్యాండ్‌ను కలిగియున్న ట్రాన్స్‌స్ట్రాయ్ (ఇండియా) లిమిటెడ్‌కి చెందిన ఆస్తి మొత్తం భాగం.
సైట్ యొక్క అక్షాంశం, రేఖాంశం మరియు కోఆర్డినేట్లు: 16.981048ఎన్, 82.061247ఇ.
బిచ్చవోలు గ్రామం, తూర్పు గోదావరి జిల్లాలోని ఎక 2.04 పూర్తి విస్తీర్ణపు పశ్చిమవైపునలో ఎక 1.50లోని ఎక 0.70 నార్త్ ఈస్ట్ కార్నర్ విస్తీర్ణంతో సర్వే నెం.223/1లోని భూమి. **సరిహద్దులు: ఉత్తరం:** హక్కుదారు భూమి, **దక్షిణం:** సామలకోట రోడ్డు భూమి, **తూర్పు**: సొడసాని పుట్టయ్య భూమి, **పడమర:** హక్కుదారు భూమి. బిచ్చవోలు గ్రామం, తూర్పు గోదావరి జిల్లాలోని ఎక 2.88 పూర్తి విస్తీర్ణపులో అనగా ఎక 0.80 మరియు ఎక 0.54 విస్తీర్ణపు సర్వే నెం.224/3 మరియు ఎక 0.68 పూర్తి విస్తీర్ణంలో ఎక 026 విస్తీర్ణపు సర్వే నెం.224/2లోని భూమి. **సరిహద్దులు: ఉత్తరం:** హక్కుదారు భూమి, **దక్షిణం:** సేనాపతి అప్పారావు భూమి, **తూర్పు:** హక్కుదారు భూమి, **పడమర**: నేలపాల సూర్యుడు భూమి.
బిచ్చవోలు గ్రామం, తూర్పుగోదావరి జిల్లాలోని ఎక 8.96 పూర్తి విస్తీర్ణంలో ఎక 0.20 విస్తీరంగల సర్వే నెం.221/2బి లోని భూమి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** కడ నాగమణి భూమి, **దక్షిణం:** సదనల్ సూరిబాబు భూమి, **తూర్పు:** బండారు ప్రదీప్ కుమార్ భూమి, **పడమర:** వూడి గోవిందరావు భూమి.
బిచ్చవోలు గ్రామం, తూర్పుగోదావరి జిల్లాలోని ఎక 3.23 పూర్తి విస్తీర్ణంలో ఎక 1.115 విస్తీరంగల సర్వే నెం.226/1బి లోని భూమి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం**: రైల్వే భూమి, **దక్షిణం:** హక్కుదారు భూమి (ఎగ్జిక్యూటెంట్ మరియు కెహతా చంద్రరావు నుండి కొనుగోలుచేసినది), **తూర్పు:** ఎగ్జిక్యూటెంట్ మిగిలిన భూమి, **పడమర:** భూమి హక్కుదారు (ఎగ్జిక్యూటెంట్ & కేతా చంద్రరావు నుండి కొనుగోలుచేసినది).
బిచ్చవోలు గ్రామం, తూర్పు గోదావరి జిల్లాలోని ఎక 0.26 పూర్తి విస్తీర్ణంలో ఎక 0.24 విస్తీర్ణంగల సర్వే నెం.225/2లోని భూమి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** హక్కుదారు భూమి, **దక్షిణం:** సామలకోట రోడ్డు భూమి, **తూర్పు:** సేనాపతి త్రిమూర్తులు మరియు ఇతరుల భూమి, **పడమర:** నేలపాల సూర్యుడు మరియు ఇతరుల భూమి.
బిచ్చవోలు గ్రామం, తూర్పు గోదావరి జిల్లాలోని ఎక 2.80 పూర్తి విస్తీర్ణంలో ఎక 0.50 విస్తీర్ణంగల సర్వే నెం.227/3బి లోని భూమి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** హక్కుదారు భూమి, **దక్షిణం:** జంగా వెంకట రెడ్డి భూమి, **తూర్పు:** కంచర్ల మంగతాయారు భూమి, **పడమర:** హక్కుదారు భూమి.
బిచ్చవోలు గ్రామం, తూర్పు గోదావరి జిల్లాలోని ఎక 2.04 పూర్తి విస్తీర్ణంలో ఎక 0.20 విస్తీర్ణంగల సర్వే నెం.223/1 లోని భూమి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** కడ నాగమణి మరియు ఇతరుల భూమి, **దక్షిణం:** సేనాపతి అప్పారావు భూమి, **తూర్పు:** సేనాపతి అప్పారావు భూమి, **పడమర:** హక్కుదారు భూమి.
బిచ్చవోలు గ్రామం, తూర్పు గోదావరి జిల్లాలోని ఎక 2.82పూర్తి విస్తీర్ణంలో ఎక 1.40 విస్తీర్ణంగల సర్వే నెం.227/3బి లోని భూమి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** రైల్వే భూమి, **దక్షిణం:** వంగ వీరబాబు, కోడె వీర్రాజు మరియు ఇతరుల భూమి, **తూర్పు:** కంచర్ల మంగతాయారు మరియు ఇతరుల భూమి, **పడమర:** నేలపాల కృష్ణ మరియు ఇతరుల భూమి.
బిచ్చవోలు గ్రామం, బిక్కవోలు, తూర్పు గోదావరి జిల్లాలోని ఎక 8.96 పూర్తి విస్తీర్ణంలో ఎక 0.74 విస్తీర్ణంగల సర్వే నెం.221/2బి లోని భూమి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** రైల్వే భూమి, **దక్షిణం:** తణుకు చింతలమ్మ & ఇతరుల భూమి, **తూర్పు:** అనుసూరి పెదవేరన్న భూమి, **దపమర:** నక్క వీరన్న భూమి.
బిచ్చవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లాలోని ఎక 3.23 పూర్తి విస్తీర్ణంలో ఎక 0.60 విస్తీర్ణంగల సర్వే నెం.226/1బి లోని భూమి మొత్తం భాగం.
సరిహద్దులు: ఉత్తరం: హక్కుదారు యొక్క భూమి (కేతచంద్రరావు నుండి కొనుగోలుచేసినది), **దక్షిణం:** కంచర్ల మంగతాయారు భూమి, **తూర్పు:** హక్కుదారు భూమి (కేతా చంద్రరావు నుండి కొనుగోలుచేసినది), **పడమర:** ఈలి చిన అప్పారావు మరియు ఇతరుల భూమి
బిచ్చవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లాలోని ఎక 3.23 పూర్తి విస్తీర్ణంలో ఎక 1.01 1/2 విస్తీర్ణంగల సర్వే నెం.226/1బి లోని భూమి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** రైల్వే భూమి, **దక్షిణం:** అనుసూరి సూరమ్మభూమి, **తూర్పు:** అనుసూరి పెదవీరన్న భూమి, **పడమర:** ఎలి చిన అప్పారావు భూమి.
బిచ్చవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లాలోని ఎక 4.12 పూర్తి విస్తీర్ణంలో ఎక 0.50 విస్తీర్ణంగల సర్వే నెం.226/1బి లోని భూమి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** అనుసూరి పెదవీరన్న భూమి, **దక్షిణం:** కట్టా సూరన్న భూమి, **తూర్పు:** అనుసూరి పెదవీరన్న భూమి, **పడమర:** అనుసూరి సూరమ్మ మరియు ఇతరుల భూమి.
బిచ్చవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లాలోని (ఎక 0.39 పూర్తి విస్తీర్ణపు) ఎక 0.26 పూర్తి విస్తీర్ణంలో ఎక 0.23 విస్తీర్ణపు సర్వేనెం.223/4 & ఎక 2.04 పూర్తి విస్తీర్ణంలో ఎక 0.16 విస్తీర్ణపు సర్వే నెం.223/1 లోని భూమి మొత్తం భాగం. **సరిహద్దులు: ఐటమ్ నెం.1:- దీనితో అనుబంధించడినది, సరిహద్దులు: సర్వే నెం.223/1లోని 0.16 ఎకరాల విస్తీర్ణం: ఉత్తరం:** సొడసాని పుట్టయ్య భూమి, **దక్షిణం:** పంట కాలువ భూమి, **తూర్పు:** తణుకు సత్తయ్య భూమి, **పడమర:** సేనాపతి అప్పారావు భూమి. **ఐటమ్ నెం.2: దీనితో అనుబంధించబడిని, సరిహద్దు: సర్వే నెం.223/4లో 0.23 ఎకరాల విస్తీర్ణం: ఉత్తరం:** నీలపాల సూర్యుడు భూమి & వెండర్ మిగిలిన భూమి, **దక్షిణం:** పంట కాలువ, **తూర్పు:** నీలపాల భూమి సూర్యుడు, **పడమర:** నీలపాల సూర్యుడి భూమి.
బిక్కవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లాలోని నార్తన్ సైడ్‌లోని సర్వే నెం.227/3బి కు మార్చబడిన ప్రస్తుత సర్వే నెం.ఇది మరియు ఎక 2.82 పూర్తి విస్తీర్ణంలో ఎక 0.90 విస్తీర్ణంతో సర్వే నెం.227/3 మరియు 227/2బి లోని భూమి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** రైల్వే భూమి, **దక్షిణం:** ఎలి చిన అప్పారావు భూమి, **తూర్పు:** అనుసూరి పెద వీరన్న భూమి, **పడమర:** సర్వే నెం.227/4బి లో జంగా వెంకట రెడ్డి & ఇతరుల భూమి.
బిచ్చవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లాలోని ఎక 8.96 పూర్తి విస్తీర్ణంలో ఎక 0.30 విస్తీర్ణంగల సర్వే నెం.221/2బి లోని భూమి మొత్తం భాగం. దీనితో అనుబంధించబడినది, **సరిహద్దులు: ఉత్తరం:** రైల్వే భూమి, **దక్షిణం:** అనుసూరి పద్మజ భూమి, **తూర్పు:** బండారు ప్రదీప్‌కుమార్ భూమి, **పడమర:** హక్కుదారు భూమి.
బిచ్చవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లాలోని ఎక 1.15 పూర్తి విస్తీర్ణంలో ఎక 1.15 విస్తీర్ణపు సర్వే నెం.225/3లోని భూమి మొత్తం భాగం. దీనితో అనుబంధించబడినది మరియు **సరిహద్దులు: ఉత్తరం:** అనుసూరి వి.వి.మణికుమార్ భూమి, **దక్షిణం:** అనుసూరి వెంకట రమణ మరియు ఇతరుల భూమి, **తూర్పు:** మండల రాణి &ఇతరుల భూమి, **పడమర:** హక్కుదారు భూమి (ఎగ్జిక్యూటెంట్ మరియు కేతా చంద్రరావు నుండి కొనుగోలుచేసినది).
బిచ్చవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని (ఎక 0.60 పూర్తి విస్తీర్ణం)లో ఎక 2.88 విస్తీర్ణపులోఎక 0.44 విస్తీర్ణంతో సర్వే నెం.224/3 మరియు ఎక 0.38 పూర్తి విస్తీర్ణంలో ఎక 0.16 విస్తీర్ణపు సర్వే నెం.224/2లోని భూమి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** వూడి గోవిందరావు భూమి, **దక్షిణం:** కట్టా సుబ్బారావు భూమి, **తూర్పు:** మర్రెడ్డి దుర్గమ్మ భూమి, **పడమర:** మండల రాణి భూమి.
బిచ్చవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లాలోని ఈస్ట్‌వెస్టర్న్ కార్నర్‌యొక్క 2.04 ఎకరాల పూర్తి విస్తీర్ణంలో ఎక 0.40 విస్తీర్ణపు సర్వే నెం.223/1లోని మొత్తం భాగం. సరిహద్దులు: **దీనికి అనుబంధించినది, సరిహద్దులు: ఉత్తరం:** నీలపాల వీరవెంకన్న భూమి, **దక్షిణం:** నీలపాల చంద్రయ్య భూమి, **తూర్పు:** సేనాపతి అప్పారావు భూమి, **పడమర:** నీలపాల చంద్రయ్య భూమి.
బిక్కవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లాలోని వెస్ట్ సౌత్ కార్నర్ లోని 1.18 ఎకరాల పూర్తి విస్తీర్ణంలో ఎక 0.22 విస్తీర్ణంతో సర్వే నెం.224/1బిలోని భూమి మొత్తం భాగం. **దీనికి అనుబంధించబడినది. సరిహద్దులు: ఉత్తరం:** రైల్వే భూమి, **దక్షిణం:** హక్కుదారు భూమి (ఈ రోజు అనుసూరి పెద వీరన్న నుండి కొనుగోలుచేసినది), **తూర్పు:** వూడి గోవిందరావు భూమి, **పడమర:** రైల్వే భూమి.
బిక్కవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లాలోని నార్తన్ సైడ్ లోని 1.78 ఎకరాల పూర్తి విస్తీర్ణంలో ఎక 0.40 విస్తీర్ణంతో సర్వే నెం.227/4బిలోని భూమి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** నేలపాల సుబ్బన్న భూమి, **దక్షిణం:** వంగ వీరబాబు భూమి, **తూర్పు:** ఎలి చిన అప్పారావు భూమి, **పడమర:** ఇల్లపల్లి రోడ్డు.
బిక్కవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా (సర్వే మరియు ఎంజాయ్‌మెంట్ ప్రకారం సర్వే నంబర్ 224/1బి లోని ఎక.0.95 విస్తీర్ణం మేరకు) (1.12 ఎకరాల పూర్తి విస్తీర్ణంలో) వెస్టర్న్ సైడ్‌లోని రెండు సర్వే నెం.లోని 12.63 ఎకరాల పూర్తి విస్తీర్ణంలో ఎక 0.50 విస్తీర్ణపు సర్వే నెం.224/1బి & వెస్ట్ ఈస్టర్న్ సైడ్ లోని 2.92 ఎకరాల పూర్తి విస్తీర్ణంలో 0.62 ఎకరాల విస్తీర్ణపు సర్వే నెం.224/1 లోని భూమి మొత్తం భాగం, **దీనితో అనుబంధించబడినది, సరిహద్దులు: ఉత్తరం:** రైల్వే భూమి, **దక్షిణం:** లొల్ల సూరిబాబు భూమి @ నీటి బోడె, **తూర్పు:** నక్క వీరన్న భూమి, **పడమర:** కడ నాగమణి & ఇతరుల భూమి.
బిచ్చవోలు గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లాలోని 3.56 ఎకరాల పూర్తి విస్తీర్ణంలోగల ఎక 050 పూర్తి విస్తీర్ణపు సర్వే నెం.224/3 (ఎక 0.45) మరియు సర్వే నెం.224/2 (ఎక 0.05)లోని భూమి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** వూడి గోవిందరావు భూమి, **దక్షిణం:** సనపతి అప్పారావు భూమి, **తూర్పు:** మండల రాణి భూమి, **పడమర:** కడ నాగమణి భూమి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 03-06-2024

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా